# అడల్ట్స్ ఓన్లీ కథ



# ఎదురిల్లు

హంసలేఖ

బాల్కనీలో వున్న చైర్‌లో కూర్చుని తనువుకు ఎంతో హాయి గొల్పుతున్న వాతావరణాన్ని ఆస్వాదిస్తూ, నా ఇంటి గేటుకు అవతల కాస్తదూరంలో వున్న ఇంటికేసి పరిశీలనగా చూడసాగాను. ఆ ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. అయినా ఎంతో అపురూపమయిన వస్తువును చూస్తున్నట్లుగా నా కళ్ళు ఆ ఇంటిమీదే వున్నాయి.

అప్పటికే మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. అవి కరిగి జల్లులుగా కురవడానికి ఆట్టే సమయం పట్టదు. గాలి ఉండి ఉండి వేగం పెరుగుతోంది. ఆ గాలికి ఊగుతున్న ముంగురులను సరిచేసుకుంటున్న నాకు ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒక మంచి వేడి టీ తాగాలనిపించింది.

నేను అలా అనుకున్న కాసేపటికే నా మనసు గ్రహించిందా అన్నట్టు రత్తాలు టీ కప్పుతో వచ్చింది నా దగ్గరకు. అందుకు నేను ఆశ్చర్యపోతూనే తనని మెచ్చుకోలుగా చూసాను. నాకు ఎప్పుడు ఏమి కావాలో అది ఖచ్చితంగా గుర్తించడం రత్తాలుకున్న ప్రత్యేకత. ఎంతమంది పని మనుషులలో ఉంటుంది ఈ గుణం. టీ కప్పు అందుకున్నాను. టీ సిప్ చేస్తూనే ఎదురింటికేసి చూడసాగాను.

''అమ్మగారూ రాత్రికి వంట ఏం చేయమంటారూ'' అని అడిగింది రత్తాలు.

నేను ఓ క్షణం ఆలోచించి ''ఈ రోజుకి ఏమీవద్దులే రత్తాలూ, నాకు అంతగా ఆకలయితే ఏదయినా రెస్టారెంట్ నుండి తెప్పించుకుంటాను. అన్నం ఏమయినా ఉంటే నువ్వు తీసుకెళ్ళు'' చెప్పాను.

నా మాటతో రత్తాలు మొహం ఆనందంతో విప్పారింది.

''అట్టాగేనమ్మా'' అంటూ ఆనందంగా అక్కడినుండి వెళ్ళిపోయింది తను.

నేను అన్నం తీసుకు వెళ్ళమన్నందుకే రత్తాలు మొహంలో ఆ ఆనందం అన్న సంగతి నాకు తెలుసు. కాకపోతే నాకు అనవసరం అనిపించింది, రత్తాలుకి మహాభాగ్యంగా అనిపించింది. అదే ఇక్కడ విచిత్రం.

రత్తాలు ఒంటరి ఆడది. ఒక విధంగా చూస్తే ఈ ప్రపంచంలో నేను ఒంటరినే. అయినా ఒక్కొక్కప్పుడు రత్తాలు మీద నాకు జాలి అనిపిస్తుంది. అందుకు కారణం నాదగ్గర ఉన్న డబ్బు, ఇద్దరిమధ్యా వున్న ఆర్థిక వ్యత్యాసం కావచ్చు. ఏది ఏమయినా ఇద్దరమూ ఒకే గూటి పక్షులం. కాకపోతే తను పెళ్ళి అయి ఒంటరిదయింది, నేను కాకుండానే ఒంటరినయ్యాను.

రత్తాలు అప్పుడప్పుడు ''మీకేంటమ్మగారూ రాణి లాంటి బ్రతుకు'' అని అంటుంది. అది అలా అన్నప్పుడల్లా నేను లోలోపలే నవ్వుకునేదాన్ని.

నిజంగా నేను రాణినా? నాకు నేనుగా ప్రశ్నించుకునేదాన్ని. నాది ఎలాంటి బ్రతుకో నాకు తెలుసు. ఈ లోకానికీ తెలుసు. తెలీనివాళ్ళు కొంతమంది వున్నా అది వేరే సంగతి. కానీ, విచిత్రమల్లా నాగురించి తెలిసి





## కొత్తదనం

**నిత్యం సినీ ఇండస్ట్రీలో తిరిగే తారలు కొత్తదనం కోసం ఎదురుచూడడం సహజమే. సంతోషం, నేనున్నాను వంటి చిత్రాలలో నటించి అందర్నీ మెప్పించిన శ్రీయ ఇప్పుడు తన పంథాని మార్చుకుంది. తమిళంలో ఆమెకి ఎన్నో ఆఫర్లు వస్తున్నాయిట. 'తెలుగు పరిశ్రమ నన్నెంతగానో ఆదరించింది. ఇప్పుడు తమిళంలో కూడా నాకు పేరు తెచ్చే పాత్రల గురించి వెదుకుతున్నాను' అంటోంది శ్రీయ. రోజురోజుకీ పోటీ పెరిగిపోతున్న ఈ రంగంలో అందర్నీ మెప్పించే పాత్రలు రావడం అదృష్టంగానే భావించాలి. ఆ అదృష్టం ఈ భామకి ఎంతవరకూ ఉందో తమిళరంగమే చెప్పాలి.**

నవాళ్ళు కూడా తెలీనివాళ్ళలా నటిస్తూ నన్ను గౌరవించడం. నేను చేసే వృత్తి వల్ల నాకు చాలామందితో పరిచయాలు ఏర్పడ్డాయి. వారిలో కొంతమంది రాష్ట్ర మంత్రివర్యులు కూడా వున్నారు.

సన్నగా వాన తుంపర మొదలయింది. విసురుగా వీస్తున్న గాలికి సన్న సన్నని జల్లు నా మొహం మీద తుంపరగా పడుతోంది. నా చేతిలోని కప్పు ఖాళీ అయింది. పక్కకు పెట్టాను. అప్పుడే ఎదురింటి ముందు స్కూటర్ వచ్చి ఆగింది. అంతసేపు అచేతనంగా అటువైపే చూస్తున్న నా కళ్ళలో ఆ స్కూటర్ వచ్చి ఆగడంతోనే చైతన్యం వచ్చింది. చైతన్యంతోపాటే లీలగా కదలాడిన ఓ సన్నని వెలుగు నా కళ్ళల్లో.

స్కూటర్ వచ్చి ఆగడంతోనే ఆ ఇంటి తలుపులు తెరుచుకున్నాయి. ఆ ఇంటి ఇల్లాలు నీలి గొడుగు పట్టుకుని స్కూటర్ దిగిన తన భర్త నిశాంత్ దగ్గరికి పరుగెత్తినట్టే వచ్చింది.

భార్యని చూడగానే అతని కళ్ళల్లో మెరిసిన మెరుపు అంతదూరం నుండి కూడా నా కళ్ళను దాటిపోలేదు. ఆమె తన భర్త దగ్గరికి చేరగానే వానజల్లుకు తడవకుండా తనవరకు గొడుగు అడ్డంగా పెట్టింది. చిరుజల్లులో కాస్త చిత్తడిగా తడిసిన అతను భార్యను చూసి నవ్వి ఆమె భుజం చుట్టూ చేతులు వేసి కుడి చేత్తో ఆమె చేతిలోని గొడుగు తీసుకుని ఆమెని పొదివి పట్టుకుని లోపలికి నడిచాడు.

ఒకే గొడుగు కింద వున్న వాళ్ళిద్దరినీ అలా చూస్తుంటే ఏదో అపురూపమైన దృశ్యాన్ని చూస్తున్న అనుభూతి కలిగింది నాలో. ఆ అనుభూతితోపాటు సన్నగా గుండెను కోస్తున్న అంతర్లీనమైన అసూయ.

ఎందుకు..ఎందుకు..నాలో ఈ అసూయ. చిన్న వయసులోనే వయసుకిమించి పరిపక్వత చెంది రాగద్వేషాలకతీతంగా నన్ను నేను తీర్చిదిద్దుకున్న వ్యక్తిత్వం నాది. అలాంటి నాలో కూడా ఈ అసూయ అనేది వుందంటే ఏమిటి దాని అర్థం.

తనకు కూడా అలాంటి భర్త కావాలనీ, అంతే అపురూపంగా తనను కూడా చూసుకోవాలనీ, వారి లాంటి ఏ అరమరికలు లేని దాంపత్యం తనకూ కావాలని నా మనసు కోరుకుంటుంది. ఈ జీవితానికి అది తీరదని నాకు తెలుసు. అందుకనేమో ఆ నీలిలను చూస్తే ఆ అసూయ.

వాళ్ళు లోపలికి వెళ్ళిపోయారు. నేనూ నా గదిలోకి వచ్చి బెడ్‌పై బోర్లా పడుకుని ఆలోచించసాగాను.

గతం గాయాల పుట్టయి మెదడును తొలుస్తోంది.

ఎలా పెరిగాను నేను. పద్దెనిమిది సంవత్సరాల వరకూ కూడా ఎంత అపురూపంగా గడిచిపోయింది తన జీవితం. అలాంటిది ఒక్కసారిగా ఎలా తలక్రిందులైంది.

బిజినెస్‌లో వచ్చిన భారీ నష్టంతో మా నాన్న గుండె ఆగి చనిపోవడంతో మా కుటుంబం రోడ్డున పడింది. అంతవరకూ కారు ఉంటే తప్ప బయటికి వెళ్ళని మేము చెప్పులు కూడా లేకుండా నడిరోడ్డు మధ్యన నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.

పద్దెనిమిది సంవత్సరాలు ఉన్న నేను, పదిహేను సంవత్సరాల తమ్ముడిని, పన్నెండు సంవత్సరాల చెల్లెలినీ, మమ్మల్ని కన్నతల్లి కోసం, దేవుడిచ్చిన బ్రతుకును చావకుండా బ్రతకడం కోసం నేను ఒక వేశ్యగా మారాను. అది నాకు తప్పనిపించలేదు ఆ సమయాన. ఎందుకంటే- ఆకలి. ఈ ప్రపంచంలో అన్నింటికంటే భయంకరమైనది ఆకలి.

ఆకలితో వున్నవాడు ఏం చేసినా వాడికి తప్పనిపించదు. కానీ ఆ ఆకలి తీరినవాడికి మాత్రం అది తప్పనిపిస్తుంది. నా విషయంలోనూ జరిగింది అదే.

ఇంటర్ పూర్తిచేసిన నాకు నలుగురు మనుషుల ఆకలిని తీర్చగలిగే ఉద్యోగం దొరకలేదు. నాకు దొరికిన చిన్న ఉద్యోగంతో కేవలం నా ఒక్కదాని ఆకలి మాత్రమే తీరుతుంది. మరి నావాళ్ళ సంగతి? వాళ్ళేమయిపోవాలి?

ఈ ఆలోచనే ఆనాడు నన్ను ఒక ప్రాస్టిట్యూట్‌గా మార్చింది. నేను అలా మారితేగాని నావాళ్ళ ఆకలి తీరలేదు. వాళ్ళు ఓ స్థాయికి రాలేదు మరి.

ఈ పది సంవత్సరాలలో ఎంతో డబ్బు సంపాదించాను. తమ్ముడిని బ్యాంక్ మేనేజర్‌ని చేసాను. చెల్లెలికి ఫారిన్ వెళ్ళివచ్చిన వ్యక్తితో వివాహం జరిపించాను. అమ్మను కాలు కింద పెట్టకుండా చూసుకున్నాను. కానీ నాకు నేను ఏమీ చేసుకోకుండా ఉండిపోయాను.

అయినా నాకు చివరికి మిగిలింది ఏమిటి?

నిజం తెలిసి అమ్మా, చెల్లీ, తమ్ముడు నన్ను ఛీత్కరించుకుని వెళ్ళిపోయారు.

కానీ నేను ఎవరికోసం ఇలా మారిపోయానో ఆ నిజాన్నే విస్మరించారు. ఆనాడు నేను నా స్వార్థమే కనుక చూసుకుని వుంటే నేను ఇంతగా పతనమయ్యేదాన్ని కాదుకదా! మరి ఆ కోణం నుంచి ఆలోచించలేకపోయారు నావాళ్ళు. కేవలం వాళ్ళ కారణంగానే నేను చెడిపోయానని చెప్పడం లేదు నేను.

మనిషి తన జీవితంలో జరిగిన మంచికయినా, చెడుకయినా, సాధించిన విజయాలకయినా, అపజయాలకయినా తనే కారణం. ఎవరు ఎవర్నీ చెడగొట్టలేరు. ఎవరు ఎవర్నీ బాగుచెయ్యలేరు. ఎవరి కృషితో వాళ్ళే బాగుపడతారు. ఎవరి వినాశనాన్ని వారే కొనితెచ్చుకుంటారు. ఇది సత్యం. ఈ ప్రపంచంలో భస్మాసురులూ వున్నారు, భగవంతుడూ వున్నాడు. ఎవరి వ్యక్తిత్వాన్ని బట్టే వాళ్ళు బయటికి వస్తుంటారు అని నమ్మేదాన్ని నేను.

అలాంటి నేను నా ఈ పరిస్థితికి నావాళ్ళే కారణమని ఎలా అనగలను. కానీ నా బాధల్లా ఒక్కటే. వాళ్ళ ఎదుగుదలకి నేనొక పునాదిగా మారానన్న విషయం ఎందుకు అర్థం చేసుకోలేకపోయారు. ఇంత నిర్దాక్షిణ్యంగా నన్ను ఎందుకు ఒంటరిని చేసి వెళ్ళిపోయారు.

నా కళ్ళల్లో కన్నీళ్ళు తిరిగాయి. దిండులో తల దాచుకుని కరువుతీరా ఏడ్చాను.

కన్నీళ్ళు కష్టాలను తీర్చలేవుగానీ బరువెక్కిన హృదయానికి స్వాంతననిస్తాయన్నది మాత్రం నిజం. అందుకే చాలాసేపటిదాకా అలాగే ఏడుస్తూనే వుండిపోయాను.

★ ★ ★

నా చుట్టూ అలుముకున్న ఒంటరితనాన్ని ప్రతిరోజూ వారిని గమనించడంతో మరిచిపోయేదాన్ని. అప్పుడప్పుడూ ఆమె నన్ను చూసి చిరునవ్వు నవ్వేది. నేనూ బదులుగా నవ్వేదాన్ని. ఆమె భర్త నిశాంత్ మాత్రం నన్ను చూసి ఎలాంటి భావం లేకుండా వెంటనే దృష్టి మరల్చుకునేవాడు.

అది నా అహాన్ని పూర్తిగా దెబ్బతీసింది. ఇంతవరకూ నన్ను చూసిన వాళ్ళెవరూ వెంటనే దృష్టి మరల్చుకోలేదు. ఒకవేళ అతి కష్టంగా మరల్చుకున్నా మళ్ళీ వెంటనే తిరిగి తిరిగి చూసేవాళ్ళు. అంతటి సౌందర్యం నాది. మరి అలాంటి నన్ను చూసి ఏ స్పందన లేకుండా అతను వెంటనే చూపు తిప్పుకోవడం నా మనసును చివుక్కుమనేలా చేసింది.

ఈ బాధతోపాటు నాలోని అహం నాగుపాములా బుసకొట్టింది. ఎలాగయినా అతన్ని ఆకర్షించాలనుకున్నాను. అందుకే కావాలని వారితో చొరవ చేసి పరిచయం పెంచుకున్నాను. కొంత కాలానికే నేను వారి ఇంట్లోకి ఏ సమయమయినా వెళ్ళగలిగేంత చనువు ఏర్పడింది.

వాళ్ళ ఇంటికి నేను ఎక్కువగా నిశాంత్ వున్న సమయంలోనే వెళ్ళేదాన్ని. అది కూడా అద్భుతంగా అలంకరించుకునే. ఆ అలంకరణలో నా అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసుకుని మరీ వెళ్ళేదాన్ని. అలా వెళ్ళిన ప్రతిసారీ వినీల కొంతసేపటిదాకా నన్ను రెప్పవేయకుండా చూసేది.

''అబ్బ...ఎంత అందంగా వున్నారూ'' అనేది నా వంకే చూస్తూ వినీల. అలా అనడం నాకు గర్వంగానే అనిపించినా నేను ఆశించింది అది కాదు. నా అందాన్ని చూసి నిశాంత్ కళ్ళలో మెస్మరైజ్ అయిన భావం నాకు కావాలి. కేవలం ఆ భావమే నా అహాన్ని తృప్తిపరుస్తుంది ప్రస్తుతం. కానీ ఆ కోరిక తీరడం అంత సులువయిన విషయం కాదని ఆ తరువాత తెలిసింది.

కాని ఆ నిజం నాకు తెలిసేనాటికే నేను నిశాంత్‌తో విపరీతమైన ఆకర్షణలో పడిపోయాను. అతన్ని ఆకర్షించాలని ప్రయత్నించి నేనే అతని ఆకర్షణలో పూర్తిగా మునిగిపోయాను.

కనీసం ఒక్కరోజన్నా నిశాంత్ లాంటి వ్యక్తికి భార్యగా ఉంటే నా జన్మ ధన్యమయిపోదూ.

భార్యను అంతగా ప్రేమించే వ్యక్తి సాన్నిహిత్యంలో ఒక్కరోజు గడిపినా అది నా అదృష్టమే. ఆ తరువాత నేను చచ్చిపోయినా ఫరవాలేదు.

కాని..కాని.. ఎలా..ఎలా.. ఆ ఆశ నెరవేరేది. కానీ ఆ క్షణం నాకు తెలీదు, తొందరలోనే నా కోరిక నెరవేరుతుందని.

ఒకనాడు నేను ఊహించనివిధంగా వినీల నా ఇంటికి వచ్చింది. ఆమె రాక నాకు ఆశ్చర్యాన్ని కలిగించినా వెంటనే తేరుకుని ఆమెని ఆహ్వానించాను. ఇన్నాళ్ళ పరిచయంలో వాళ్ళను ఎప్పుడూ నేను నా ఇంటికి ఆహ్వానించలేదు.

వినీల చెపుతోంది. ''అలేఖ్యగారూ మీరు నాకో సహాయం చేయాలి. నేను అర్జెంటుగా మా పుట్టింటికి వెళ్ళాల్సిన పని పడింది. తిరిగి రెండు రోజుల్లో వచ్చేస్తాను. మావారికి హోటల్ తిండి సరిపడదు. కాస్త వారికి వంటలో సహాయం చేస్తారా''

వినీల మాటలు ఎండి బీటలువారిన నా హృదయంపై అమృతపు జల్లులే కురిపించాయి. ఆనందంగా అంగీకరించాను. మరోవైపు ఒంటరి భర్తకు అందమైన ఆడదాన్ని సహాయంగా ఉండమంటున్న ఆమెకు భర్తపై గల విశ్వాసానికి ఆశ్చర్యం కూడా కలిగింది.

★ ★ ★

తెల్లవారి ట్రైన్‌కే వెళ్ళిపోయింది వినీల. నిశాంత్ వినీలను ట్రైన్ ఎక్కించి రావడం బాల్కనీలో నుండి చూసి నేను వెనుతిరిగి నా గదిలోకి వెళ్ళి బాత్‌రూమ్‌లో తలారా స్నానం చేసాను. తరువాత నాకు ఇష్టమైన వయిలెట్ కలర్ షిఫాన్ చీర కట్టుకుని ఎక్కువ అలంకరణ చేసుకోకుండానే నిశాంత్ దగ్గరికి బయలుదేరాను. ఆరోజు రత్తాలుని పనిలోకి రావద్దని ముందే చెప్పాను.

నేను వెళ్ళేసరికి నిశాంత్ వంటగదిలో ఉప్మా చేసుకునే ప్రయత్నంలో వున్నాడు. నేను చొరవగా అతని చేతిలోని గరిట తీసుకుని-

''మీరు వెళ్ళండి నేను చేస్తాను'' అన్నాను.

''ఫరవాలేదు. వినీల అలాగే చెపుతుంది. మీరు కూచోండి. నేను చేసుకోగలను'' అన్నాడు మొహమా

## కత్రినా ఇష్టాలు

**తమ** ఇష్టానుసారం జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అయితే సినిమా ఇండస్ట్రీలో కొచ్చాక కొన్ని ఇష్టాల్ని వదులుకోవడం తప్పదంటోంది కత్రినాకైఫ్. సెక్సీగా డ్రెస్‌లేసుకోవడం అంటే తనకెంతో ఇష్టం అని చెప్పే ఈభామ బయటి ఫంక్షన్స్‌లోకి అలా వెళ్లడం కొంచెం కష్టంగా ఉంటుందంటోంది. 'ఉమ్రాజాన్', 'దిల్ వాలె దుల్హానియె లె జాయెంగె', 'తేరెనామ్' చిత్రాలంటే తనకెంతో ఇష్టం అని చెప్పే కత్రినాకి కాజోల్, మాధురీదీక్షిత్‌లు అభిమానతారలు. వారు నటించిన చిత్రాల్ని లెక్కలేనన్ని సార్లు చూడాలని ఉంది అని తన అభిమతాన్ని చెప్పుకొచ్చింది.



టంగా.

''లేదు మీరు కూచోండి. నేను చేస్తాను'' అని ఉప్మా చేయడంలో నిమగ్నమయ్యాను.


అతను ముందు గదిలోకి వెళ్ళాడు. నేను ఉప్మా చేసి రెండు ప్లేట్లలో పెట్టి ముందుగదిలోకి వచ్చాను. నన్ను చూసి చదువుతున్న పేపర్ పక్కన పెట్టాడు నిశాంత్.

ఒక ప్లేట్ అతని చేతికిచ్చి, నేను ఒక ప్లేట్ తీసుకుని అక్కడే వున్న సోఫాలో కూర్చున్నాను.

అతనితో కలిసి అలా టిఫిన్ చేస్తుంటే ఎంతో. ఆనందానికి గురైంది నా మనసు. టిఫిన్ అయ్యాక అన్నం, కూర చేసి అతనికి క్యారేజ్ సర్దాను.

''మీరు మరీ శ్రమ తీసుకుంటున్నారు. నాకు ఇబ్బందిగా ఉంది'' అన్నాడు.

''ఇందులో శ్రమేముంది నిశాంత్‌గారూ. నాకు ఎలాంటి ఇబ్బందీ లేదు. పైగా మీతో ఇలా సన్నిహితంగా ఉండటం నాకు చాల ఆనందంగా వుంది'' అతని కళ్ళల్లోకి



చూస్తూ అన్నాను.

నా మాటల్లో ఏ అర్థం స్ఫురించిందో కానీ అతను కూడా ఓ క్షణం నా కళ్ళల్లోకి అలాగే చూసాడు. కాసేపటిదాకా మా ఇద్దరి కళ్ళూ అలాగే కలుసుకుని వున్నాయి.

ఆ అలౌకిక భావన నుండి ముందుగా తేరుకున్నది నేనే.

''మీకు ఆలస్యమవుతున్నట్టుంది'' అన్నాను.

నా మాటతో అతను కూడా తేరుకుని చూపు మర్లుకుని ఫైల్స్, క్యారేజ్ చేతిలోకి తీసుకున్నాడు.

''మీరు వచ్చేదాకా నేను ఇక్కడే ఉండొచ్చా?'' అడిగాను.

''అలాగే''

అతను వెళ్ళిపోయాడు. అతను స్కూటర్ స్టార్ట్ చేసుకుని వెళ్ళేదాకా నేను వీధిగుమ్మం దగ్గరే నిలబడ్డాను. ఆ తరువాత లోపలికి వచ్చి గడియ పెట్టాను. నేను ఆ ఇంట్లో ఒక్కదాన్నే వున్నా చిత్రంగా ఒంటరిదాన్ననే భావన నా మనసులోకి అస్సలు రాలేదు. సాయంత్రం అయిందంటే అతను తిరిగి వస్తాడు. అతనికై ఎదురుచూపులో మనసు దివ్యానుభూతికి లోనవుతుంటే ఇక ఒంటరితనం ఎందుకు జ్ఞప్తికి వస్తుంది?

★ ★ ★

సాయంత్రం ఇంటిముందు స్కూటర్ ఆగిన శబ్దం వినిపించగానే నాకే తెలియని ఆనందంతో పరిగెత్తుకుని వెళ్ళి తలుపు తీసాను.

నేనెవర్ని? అతను ఎవరు? అసలు నేను ఎందుకోసం వున్నాను ఈ ఇంట్లో. నాకు ఏమీకాని మనిషి కోసం నేను ఎందుకిలా పరిగెడుతున్నాను. ఈ ప్రశ్నలేవీ నా మనసు నన్ను అడగలేదు ఆ క్షణం. అందుకేనేమో అంత ఆత్రంగా పరిగెత్తాను.

తలుపు తెరవగానే అతను లోపలికి వచ్చి ''గుడీవినింగ్'' అన్నాడు నవ్వుతూ.

''మీరు ఫ్రెష్ అయి రండి నేను ఈలోగా టీ తీసుకొస్తాను'' అన్నాను.

''అలాగే'' అతను బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు. అతను ఫ్రెష్ అయి వచ్చేసరికి నేను రెండు టీ కప్పులతో రెడీగా వున్నాను.

''రాత్రికి ఏం చేయమంటారు?'' ఒక టీ కప్పు అతనికి ఇచ్చి, మరోటి నేను తాగుతూ అడిగాను.

''ఏమండోయ్. మా ఆవిడ మిమ్మల్ని నాకు వంటలో సహాయం మాత్రమే చేయమంది. మీరేమో మొత్తం బరువంతా మీద వేసుకున్నారు'' అన్నాడు నవ్వుతూ.

''నేను ఆనందంగా చేసేదానికి మీరు బరువు అని పేరుపెట్టి నన్ను పరాయిదాన్ని చేయకండి ప్లీజ్'' అన్నాను బాధగా.

నా మాటలో ఏం ధ్వనించిందో కాని అతను మాట్లాడలేదు. కాసేపటికి ''ఐయామ్ సారీ'' అన్నాడు.

''ఇట్స్ ఆల్‌రైట్'' అని లోపలికి వెళ్ళిపోయాను.

రాత్రికి గోంగూర పచ్చడి, గుత్తివంకాయ కూర చేసాను. భోజన సమయానికి ముందు కాసేపు ఇద్దరమూ క్యారమ్స్ ఆడాము. ఆడుతున్నానన్నమాటే గానీ నా మనసంతా గజిబిజిగా వుంది.

ఇప్పుడు నేనేం చేయాలి? ఉండాలా, వెళ్ళిపోవాలా. మనసు ఉండమనే చెపుతుంది. సంస్కారం వెళ్ళిపొమ్మంటుంది. దేని మాట వినాలి నేనిప్పుడు.

''యస్.. గేమ్ ఈజ్ ఓవర్'' హుషారుగా అన్న నిశాంత్ మాటలకు ఉలిక్కిపడి ఈ లోకానికి వచ్చాను. బోర్డ్ వైపు చూసాను. నిజంగానే గేమ్ అయిపోయింది.

''కంగ్రాట్స్'' అంటూ చేయి చాపి, షేక్‌హేండిచ్చాను.

నిశాంత్ కూడా ఎలాంటి సంకోచం లేకుండా నా చేతిలో చేయి కలిపాడు.

''పదండి ఇక భోం చేద్దాం'' అన్నాను బోర్డు ముందు నుండి లేస్తూ. అతను నన్ను అనుసరించాడు. అరగంటలో ఇద్దరి భోజనం అయిపోయింది. నైట్ అతనికి పాలు త్రాగే అలవాటుందన్న విషయం నాకు ఇంతకుముందే తెలుసు. అందుకే భోజనం ముగియగానే అతనికి పాలు వేడి చేసి ఇచ్చాను. పాల గ్లాసు అందుకుంటూ కృతజ్ఞతగా నావైపు చూసాడు.

''నేను ఇక వెళతాను నిశాంత్‌గారూ'' అన్నాను. ఆ మాటతో అతను నా కళ్ళల్లోకి సూటిగా చూసాడు.

## భలే కాలక్షేపం

**అందాలతార రాణీముఖర్జీ ఇప్పుడు తన ఖాళీ టైం అంతా జంతువులతో గడుపుతోంది. 'మా కుక్కపిల్ల పప్పీ అంటే నాకెంతో ఇష్టం. నేను కనిపించకపోతే అది బెంగపెట్టుకుంటుంది. అందుకే షూటింగ్ ముగిసిన వెంటనే తన దగ్గరకి వచ్చేస్తాను. జంతువులతో కాలక్షేపం భలే సరదాగా ఉంటుంది' అంటోంది రాణీ. వీటితో గడపడం వల్ల ఎమోషన్స్ కూడా అదుపులో ఉంటాయంటోంది. నిజమేనేమో!**

''నిజంగానే అంటున్నారా ఆ మాట'' అని అడిగాడు. అతని ప్రశ్న నన్ను అయోమయానికి గురిచేసింది.

''మీ మనసులోని కోరిక ఇంకా తీరలేదు కదా అలేఖ్యగారూ'' చిద్విలాసంగా నవ్వుతూ అన్నాడు. చివాల్న తల ఎత్తి చూసాను అతని వైపు. అతని చూపులోని భావం అర్థం అయినా కానట్టుగా వుంది నాకు.

''అదే అలేఖ్యగారూ మీరు నాతో ఒకరోజు గడపాలనుకున్న కోరిక గురించి నేను మాట్లాడేది''

నిశాంత్ నోటినుండి వచ్చిన మాటలు విని అదిరిపడ్డాను నేను. క్షణకాలం నేను విన్నదేమిటో నాకు అర్థం కాలేదు. అర్థం కాగానే నా మొహం మ్లానమయింది.

''నాకెలా తెలుసు అని అనుకుంటున్నారా? మీ కళ్ళల్లోని ప్రతి భావాన్ని నేను గుర్తించాను అలేఖ్యగారూ. మీరొక ప్రాస్టిట్యూట్ అనీ, కానీ ఇప్పుడు ఆ వృత్తి మానేసారనీ నాకు తెలుసు. ఇన్నాళ్ళు మీరు ఎదురుచూసింది నాతో ఏకాంతం కోసమే కదా. ఇంతమంచి అవకాశం చిక్కితే ఉపయోగించుకోకుండా వెళ్ళిపోతున్నారే అని ''



## కొత్త ఇమేజ్

**ఇండియన్ జెన్నిఫర్‌లోపెజ్‌గా పేరు తెచ్చుకున్న సమీరారెడ్డి ఇప్పుడు బరువు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఈమధ్యకాలంలో డైటింగ్ పాటించకపోవడమే ఇందుకు కారణం అంటోంది సమీరా. నేను ఎప్పుడూ సెక్సీగా ఉండాలనుకోను. నా శరీరతత్వం అలాంటిది. నేనెలాంటి డ్రెస్‌లు వేసుకున్నా అందరికళ్లకి అలాగే కన్పిస్తాను అంటోంది. అన్నట్టు ఓ బెంగాలీ సిన్మా అవకాశం కూడా ఈ భామని వెతుక్కుంటూ వచ్చింది.**

నిశాంత్ మాటలకి ఈసారి నా మొహం కందిపోయింది.

ఏమిటతని మనస్తత్వం. ఇన్నాళ్ళు తను ఎంత ఆకర్షించాలని చూసినా ఆకర్షింపబడని ఇతను ఒక్కరోజు పరాయి ఆడదానితో ఏకాంతం చిక్కితే పక్క మీదికి ఆహ్వానిస్తున్నాడు. అంటే ఇన్నాళ్ళ అతని మంచితనం, భార్యా మీది ఇతని ప్రేమ, నన్ను చేసిన నిర్లక్ష్యం ఇదంతా నటనా? ఏమిటీ మగవాళ్ళ నైజం. ఇతని సంగతి సరే. మరి నా సంగతి ఏమిటి? నేను నిశాంత్‌తో గడపాలనుకున్నది నిజమే కానీ అది ఎలా? శారీరకంగానా లేక మానసికంగానా.

''ఏమిటి అలేఖ్యా ఇంకా ఆలోచన?''

నిశాంత్ మాటలతో తేరుకున్నాను. అతను నవ్వుతూ నావైపే చూస్తున్నాడు. సమాధానం చెప్పకుండా వెనుతిరిగి వెళ్ళి నా చెప్పులు వేసుకున్నాను. అతను నా వంకే ఆశ్చర్యంగా చూస్తున్నాడు. నేను వెళ్ళేదాన్నల్లా వెనుతిరిగి అతని వైపు చూసాను.

''చూడండి నిశాంత్! నేనొక ప్రాస్టిట్యూట్‌ని అన్న విషయం తెలిసి మీరు నన్ను ఆహ్వానిస్తున్నారో లేక నేను మీ పట్ల ఆకర్షితురాలినయ్యానన్న విషయం గ్రహించి ఆహ్వానించారో నాకు తెలీదుగానీ, నేను మీ పట్ల ప్రత్యేకమైన అభిమానాన్ని ఏర్పరచుకోవడానికి కారణం ఖచ్చితంగా మీ రూపం మాత్రం కాదు. భార్య పట్ల మీకున్న ప్రేమకి, అందమైన ఆడది ఆసక్తి కనపర్చినా చలించని మీ వ్యక్తిత్వానికి మాత్రమే నేను ఆకర్షితురాలినయ్యాను. ఇంతవరకూ మీ పట్ల నా అభిప్రాయం అలాగే వుంది. కానీ మీ వ్యక్తిత్వం ఇంత చంచలం అని తెలిసిన తరువాత కూడా మీ పట్ల నా అభిప్రాయాన్ని మార్చుకోకుంటే నేను మనిషినే కాదు''

ఒక నిముషం ఆగాను.

''వినీలకి మీమీదా, నామీదా ఎంత నమ్మకం వుంటే మనకిలా ఏకాంతం కల్పించి వెళుతుందన్న ఆలోచన మీకు లేకున్నా నాకుంది. మరో విషయం. భార్యాభర్తలుగా గడపడమంటే కేవలం సెక్స్ అనుభవించడం కాదు. అలా అనుకుంటే అది మీ వ్యక్తిత్వ రాహిత్యానికి నిదర్శనం. మనసుకు సంబంధించిన ఆత్మీయత, అనురాగం, ప్రేమ అనే భావాలతో కూడిన మానసిక బంధం నాకు ఎవరితో ఏర్పడలేదు కాబట్టి. కానీ, భార్యాభర్తల విషయంలో అలా జరగదు. భర్తకు ఏమయినా జరిగితే ఆ గాయం మానేదాకా ఆ భార్య మనసు విలవిల్లాడుతుంది. అతనికి సపర్యలు చేస్తుంది. ఆ గాయం తగ్గేవరకూ తన శారీరక వాంఛను కూడా మరచిపోతుంది. ఒకరి భావనను మరొకరు పంచుకునే మానసిక బంధం భార్యాభర్తల మధ్య ఉంటుంది. అది లేకుండా జరిగే సెక్స్ కేవలం శారీరక క్రీడ అవుతుందే కానీ అందమైన దాంపత్యం అనిపించుకోదు.''

నిశాంత్ దిగ్భ్రాంతికి లోనయి అలాగే చూస్తున్నాడు.

''మీరు ఇంత అద్భుతంగా జీవితంలో నటించగలరని తెలియనప్పుడు మీతో భార్యగా ఒక్కరోజు గడిపినా చాలనుకున్నాను. ఈ రోజంతా అలాగే గడిపాను. ఉదయం నుంచీ మీకు వంట చేసి పెట్టి మీకు లంచ్ ఇచ్చి, ఆఫీస్ ఫైల్స్ సర్ది మిమ్మల్ని ఆఫీసుకి సాగనంపి, సాయంకాలం మీరు తిరిగి వచ్చేదాకా ఎదురుచూస్తూ, మీరు రాగానే కళ్ళల్లో వెన్నెల దీపాలు వెలిగించుకుని మీకు స్వాగతం పలికి, మీతో టీ సేవించి భోజనం చేసి ఆటలు ఆడి, ఒక భార్య భర్తతో పొందే ప్రతి మానసికమైన ఆనందాన్ని నేను పొందాను. ఈ అనుభవాల్ని అనుభూతులుగా మిగుల్చుకోవాలనుకున్నాను, కొన్ని నిముషాల ముందు దాకా. కానీ మనసంతా మురికి నింపుకొని, మీ హిపోక్రటిక్ మెంటాలిటీ చూసాక, నేను ఈ రోజంతా ఇలా మీతో గడిపినందుకు చాలా బాధపడుతున్నాను.''

అతనిలో ఇంకా చలనం లేదు.

''చివరగా ఒక్క విషయం. ఇక ముందయినా వినీల పట్ల మీరు ప్రదర్శిస్తున్న ప్రేమలో నటన లేకుండా చూసుకోండి. లేకుంటే ఏదో ఒకనాడు నిజం తెలిసినప్పుడు వినీలలో రగిలిన క్రోధాగ్నిలో మీరొక శలభంగా కాలిపోతారన్నది మాత్రం నిజం''

చెప్పాల్సింది చెప్పాక ఇక అక్కడ ఒక్కక్షణం కూడా ఉండాలనిపించక వెనుతిరిగి వచ్చేసాను.

తిరిగి వచ్చానుగానీ నాలో ఎన్నో సందేహాలు.

ఒకవేళ నిశాంత్ నిజస్వరూపం తెలిస్తే వినీల ప్రవర్తన ఏ విధంగా వుంటుంది? అతడ్ని క్షమిస్తుందా లేక తన వ్యక్తిత్వాన్ని నిలుపుకొంటుందా?

నాలోని సందేహాన్ని సమాధానం కోసం కాలానికే వదిలేసాను. కానీ, ఆ తరువాత నేను ఎప్పుడూ బాల్కనీలోకి వెళ్ళి ఎదురింటికేసి చూడలేదు.

☆